# ఇంటర్వ్యూ

ఇందలి పాత్రలు :–

సావిత్రమ్మ

విమల

శైలజ

లలిత

చిన్నపాప



శ్రీమతి మాధవపెద్ది ప్రభ్యా శీలా ప్రసాద్

## ఒకటవ అంకం

(తెర లేవంగానే – అదొక మధ్యతరగతి డ్రాయింగు రూము లాంటిది. పాతకుర్చీలు రెండు. ఒక సోఫా పాతది. ఒక పక్కన ఒక మంచం. కింద చాప వుంటాయి. గోడలకి పాత కేలెండర్లు– ఫొటోలు వ్రేలాడుతూంటాయి.)

సావిత్రమ్మ (వయసు సుమారు నలభై అయిదు యాభై మధ్య వుండచ్చు) బూజులు దులుపుతూ వుంటుంది. పక్కన ఒక చిన్నపాప కాగితాలు చింపిపోస్తూ – ఏడుస్తూ వుంటుంది.

సావి : అబ్బబ్బ...బ్బా... ఏడుపాపవే తల్లీ.. ఏ పనీ తోచకుండా వుంది. (పారేసిన కాగితాలు తీస్తూ) ఈ కాయితాలు తియ్యడం ఇప్పటికి పదోసారి... (విసుక్కుంటూ) ఆ తల్లి వుందంటే... పిల్లల్ని మానుకోదు కదా... ఆవిడకెక్కడ ? ఆవిడ షోకులూ... ఆవిడ హోషే సరిపోతుందాయె...

(కుర్చీలు సరిగ్గా వేసి – పక్క దులిపి వేసి... దిండ్లు గోడకానిస్తుంది...)

అబ్బ... నడుం పడిపోతోంది. ఒసేయ్... ఊరుకో నువ్వు... ఊరుకోమన్నానా ?... రెండు తగిలిస్తానంతే... (విసురుగా దగ్గిరికి వెళ్తుంది)

(ఆ పిల్ల అరున్నొక్కరాగం ఇంకా ఎక్కువవుతుంది)

(అంతలో విమల విసురుగా లోపల్నించి వస్తుంది. వయసు సుమారు పాతిక సం॥లు ఉండచ్చు. కాస్త ఫాషనుగానే కనిపిస్తుంది.)

విమ : (ఏడుస్తున్న పిల్లని ఎత్తుకుని) ఇదిగో అత్తయ్యా ఇప్పుడే చెప్తున్నా... నా పిల్లని గానీ... నన్నుగానీ... ఏమన్నా అన్నావంటే వూరుకునేది లేదు.

సావి : ఏం బెదిరిస్తున్నావా ? అవ్వ... పిదపకాలం... అత్తననే గౌరవం వుందిటే నీకు ? పెద్దా చిన్నా అంతరమన్నా వుందా ?

విమ : నీకుందా –అంతరం ? నీ విసుగంతా ఈ పసిపిల్లమీదా ?

సావి : లేకపోతే ... అన్నీ ఒక్కదాన్ని సర్దలేక ఛస్తున్నా ... ఇంట్లో ఇంతమంది వున్నా ... తిని కూచుంటారే తప్ప ఒక్కళ్లు ... ఒక్క పనికి రారు ... ఏం ... పిల్లనట్లా వదిలేయకపోతే చూసుకోరాదూ ? నేను సర్దిందంతా పాడుచేస్తోంది రాక్షసి ...

విమ : అదిగో అదే వద్దన్నాను. ఇంక మళీ ఇట్లాగే అన్నావంటే, ఆవచ్చే విడతో చెప్పేస్తాను నీ సంగతీ, నీ కూతురు సంగతీను! ఇంతకు ముందు వాటిలాగే ఇదీ వెవక్కి పోగలదు జాగ్రత్త!

సావి : ఏం చేస్తావే... నా సంగతీ, నా కూతురి సంగతీను? అసలు మా వంశ మెట్లాంటిదో నీ మొహానికేం తెలుసే?

విమ : (వ్యంగ్యంగా) ఆ తెలుసు... తెలియకేం? నీ కూతురు పళ్ళు తోముకోకుండానే కాఫీ సేవించడం- నువ్వేమో స్నానం చెయ్యకుండానే వంట చెయ్యడం బాగా తెలుసు!

సావి : నీకెంత పొగరే? మొగుడికి దమ్మిడీ సంపాదన లేకపోయినా- ఏంత ఎగిరెగిరి పడతావే?

విమ : ఏమిటీ? నా మొగుడికి సంపాదన లేదా? మీరు తినేదంతా ఎక్కడవించి వస్తోందో?

సావి : ఎక్కడ్నించా...?

(ఇంకేదో అనబోతుండగా లోపల్నించి శైలజ గొంతు)

శైల : అమ్మా... ఇంక చాల్లేవే ఆపండి. అవతల ఆవిడొచ్చే వేళయింది.

(మూతులు, చేతులు తిప్పుకుంటూ విసురుగా ఇద్దరూ చెరో వైపుకి వెళ్ళారు)

(తెర)

## రెండవ అంకం

(అదే రూము ఇంకొంచెం సర్ది వుంటుంది సావిత్రమ్మ, శైలజ (దాదాపు పాతిక సం॥లు) మంచంమీద కూర్చొని వుంటారు సావిత్రమ్మ శైలజకి అలంకరణ చేస్తూ వుంటుంది)

శైల : అబ్బ — ఏమిటమ్మా! ముది పేరక్కలాగ చీర కట్టుకోమంటావ్? చక్కగా పరికిణీ, ఓణీ అయితే ఏంత బావుంటుంది?

సావి : తప్పమ్మా, అట్లా అనగూడదు. నువ్వింకా చిన్నపిల్లవిగావు. కొస్త హుందాగా వుండాలి. ఇప్పుడు చూడు ఏంత బావున్నావో?...

అదిసరేగానీ- చూడూ ఆ వచ్చే ఆవిడా- ఆయన 'సిస్టర్' అన్నారు- సిస్టర్ అంటే అక్కా కావచ్చు, చెల్లెలూ కావచ్చు కదూ?

శైల : అవునే అమ్మా... నీకు ఇంగ్లీషు బాగావచ్చే...?

సావి : అవునే గానీ ... ఆవిడ అక్కే గనక అయితే ఒకరకంగా మాటాడాలి — ఆవిడతో నువ్వు, చెల్లెలయితే మరోరకంగా మాట్లాడాలి!

శైల : అంటే ఎట్లాగే? అమ్మో ... నాకు అసలు మాట్లాడాలంటేనే చచ్చే భయమే...!

సావి : ఛీ... భయం ఏందుకే. ఏవిధంగా మాట్లాడాలో నేను చెబుతాగ?

శైల : నువ్వే మాట్లాడరాదూ?...

సావి : నేనా? ఏం బావుంటుంది? పైగా ఆవిడ నిన్ను చూడాలని వస్తోంది. ఆవిడ చూసి సెలెక్ట్ చేస్తే, ఆ తరువాత 'ఆయన' వస్తాట్ట! ఈవిడగనక సరేనంటే మూడొంతులు పెళ్లి జరిగిపోయినట్టే...

శైల : అదేమిటి? నేను పెళ్లి చేసుకోబోయేది ఆ అబ్బాయిని కాదా?

సావి : అవున్లేవే! మరీ అంత పిచ్చి మాలోకం లాగా వుండకు- కొస్త పెళ్లయే వరకన్నా.

శైల : ఆ తరువాత వుండచ్చా?

సావి : అబ్బబ్బ. నీతో చచ్చే చావొచ్చిందే...

శైల : చచ్చే చావేమిటి? అంటే?

సావి : నా తలకాయగానీ- నే చెప్పే మాట విను.

శైల : ఆం- వింటా చెప్పు.

సావి . అవచ్చే ఆవిడ ఆయన అక్కనకో అప్పుడేమో...

శైల : అనుకోవడ మెట్లా?

సావి : (కసురుతూ) నోరు మూసుకుని విను చెప్పే.

శైల . (చేత్తో నోరు మూసుకుంటుంది)

సావి : ఆవిడ గనక ఆయనకి అక్కే అయితే... ఆవిడకి పెళ్ళయ్యే వుంటుంది. పిల్లలు గూడా వుండి వుండచ్చు బహుశా. అందుకని ఆవిడతో ఎట్లా మాట్లాడాలంటే...


"రండమ్మా! నమస్కారం కూచోండి" అని ఆవిడ కూచున్నాక, మనమూ కూచోవాలి ఆ తరువాత, పిల్లల్ని తీసుకురాలేదేం. వాళ్ల పేరేమిటి... ఇట్లా అడగాలి. పిల్లలు ఆడపిల్లలే అయితే... ఆడపిల్లలంటే నాకు చాలా ఇష్టం. ఇంట 'లక్ష్మి'- అనాలి అట్లాగాక వాళ్ళు మొగపిల్లలే గనక అయితే... వాళ్లే ఇష్టం- అనాలి ఇద్దరూ గనక వుంటే 'బావుంది. చక్కగా పాప- బాబు ముచ్చటగా వుంటుంది' అనాలి. ఆవిడ కిష్టమైన వాటిని సమర్థించాలి. ఇష్టంలేని వాటిని విందించాలి తెలిసిందా?

శైల : (నోరు మూసుకనే తలాడిస్తుంది)

సావి : (ఆశ్చర్యంగా) అదేమిటే?

శైల : (చెయ్యి తియ్యకుండానే) నోరు మూసుకోమన్నావుగా?

సావి : చెయ్యి తియ్యి ముందు. (చేతిని



లాగేస్తుంది) ఆఁ ఇంక ఆవిడ చెల్లెలే అయితే

శైల: ఎవరి చెల్లెలు?

సావి: అదేనే శివకుమారం చెల్లెలు.

శైల: ఆయనెవరు?

సావి: (నెత్తి బాదుకుని) నీకు కాబోయే పెళ్ళికొడుకు.

శైల: ఆఁ... ఆఁ... చెప్పు అర్థమైంది.

సావి: అర్థమయిందా? బతికాం... ఆవిడ ఈయన చెల్లెలే అయితే..

శైల: అదెలా తెలుస్తుంది?

సావి: తెలీదుటే...? పెళ్ళికాని పిల్ల తీరు...!

శైల: అంటే నాలాగా వుంటుందా?

సావి: ఆఁ... ఇంచుమించు అట్లాగే వుండచ్చు

శైల. (ఉత్సాహంగా) అయితే చెప్పు. తప్పకుండా తెలుసుకోవాలి.

సావి: ఆయన చెల్లెలే అయితే చదువు కుంటూవన్నా వుండాలి లేదా ఉద్యోగం అన్నా చేస్తూ వుండాలి మరి పెళ్ళికాని పిల్లకదా? కాస్త మొగమాటంగా సిగ్గు సిగ్గుగా వుండచ్చు. అప్పుడు మన పని సులువు. ఆవిడ మనని ప్రశ్నించే బదులు— మనమే ఆవిణ్ణి ప్రశ్నలడగచ్చు

చదువుకుంటున్న పిల్ల అయితే, ఏ కాలేజీ—ఏ గ్రూపు— ఇవి అడగాలి. కొంత ఈ రోజుల సినిమాలగురించి—పాటల గురించి మాట్లాడచ్చు ఆ తరువాత ఆవిడకీనాటి మధువిక రచయిత్రులలో ఎవరంటే ఇష్టమో - ఎందుకో ... ఈ సంగతులు చర్చించచ్చు

అదే ఆవిడ ఉద్యోగస్థురాలయితే— ఆవిడ పని చేసేది ఎక్కడో తెలుసుకోవాలి ఆ ప్రదేశాన్ని పొగడాలి. ఆవిడ కట్టూ—బొట్టూ తీరుని మెచ్చుకోవాలి ఆవిడ సన్నగా వుంటే- సన్నగా వుంటేనే అందంగా వుంటారు ఎవరైనా—అనాలి. లేదా లావుగా వుంటే లావులోనే అందం వుంది అనాలి...

శైల: అమ్మో... ఇవన్నీ ఎట్లాగే అమ్మా గుర్తుంచుకోవడం? ఒక కాయితం మీద రాసుకొని బట్టీ పట్టనా?

సావి. ఇంకెప్పుడె బట్టీ పట్టేది? ఆవిడొచ్చేస్తుంటేనూ! నేనుకొన్నిఅందిస్తాలే... కొన్నన్నా గుర్తుంచుకో చాలు... ఈ సంబంధం కుదిరి తీరాలి (తలుపు చప్పుడు)

# ఇంటర్వ్యూ

అదిగో .. ఆవిడేనేమో! వచ్చినట్లుంది. నువ్వు లోపలికెళ్ళు... (పెద్దగా) ఆఁ... ఆఁ ... వస్తున్నా ... (అంటూ లోపలి కెళ్తుంది)

(శైలజ మరోవైపుకి వెళ్తుంది.)

(తెర)

## మూడవ అంకం

(అదే గది ఇంకాస్త అందంగా వుంటుంది సావిత్రమ్మతో లలిత ప్రవేశం.

### భూగర్భంలో సముద్రం

రష్యాలోని అరల్ సముద్రం అడుగున 300-500 మీటర్ల లోతున మరో సముద్రం ఉనికి బయటపడింది. ఈ ఉప్పునీటి సముద్రం గురించి అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు యీ కొత్త సముద్రం ఉనికిని కనుగొన్నారు. అరల్ సముద్రం రెండు అడుగు మట్టాలనూ కలుపుతూవున్న అనేక భూగర్భ నావులను యీ పరిశోధకులు కనుగొన్నారు ఈ రెండు సముద్రాలు కూడా ప్రధానంగా పర్వతాలలో పుట్టి భూగర్భంలో ప్రవహిస్తున్న నదుల నుండే నీటి సరఫరాను పొందుతున్నాయి.

లలిత వయసు సుమారు ఇరవై రెండు-ఇరవై మూడు వుండచ్చు)

సావి: రామ్మా- రా- నీ కోసమే చూస్తున్నాం. నాన్నగారి ఉత్తరం నిన్ననే అందింది. కులాసాగా వున్నారా అందరూ? దా కూచో... నీ పేరేమిటన్నావూ?

లలి: (కూచుంటూ) లలితండీ.

సావి: (తనూ కూచుంటూ) లలితా.. చాలా మంచి పేరు. అమ్మవారి పేరు. లక్షణంగా వుంది మా అమ్మాయి పేరూ అమ్మవారి పేరే- శైలజ అమ్మా శైలూ (అని పిల్చి) ఆఁ నువ్వు కాఫీ తాగుతావుగా అమ్మా? ముందు కాఫీతాగి, ఆ తరువాత స్నానం అదీ కానిద్దువుగాని.

లలి: ఫరవాలేదండీ... తొందరేం లేదు. ఆఁ హరిరావుగారు లేరాండీ?

సావి: ఆయనామ్మా? లేరు. ఇప్పుడే ఏదో పనుందంటూ బయటికెళ్ళారు. వచ్చేస్తారు. ఏమన్నా చెప్పాలంటే నాతో చెప్పు తల్లీ, సందేహించకు.

లలి: అబ్బే ఏం లేదండీ నాకు ఇక్కడ లేడీస్ కాలేజీలో కొంచెం పనుంది. అక్కడికి వెళ్ళాలి.

సావి: దాందేముందమ్మా ... వెళ్దువు గానిలే.. మా అమ్మాయి వస్తుందిలే నీకు సాయం. దానికి ఏది చెప్పినా ఇట్టే చేసేస్తుంది అంత చలాకీ- నా కూతురని నేను పొగుడుకోకూడదు గానీ, పనికి పనీ, పాటకి పాటా అన్నీవచ్చు. నువ్వే చూస్తావుగా?

లలి: ఇందులో పొగడ్త ఏముందండీ- వున్నమాట చెప్తున్నారు.

సావి: నాతల్లే— మంచి మాటన్నావమ్మా

(శైలజ ట్రేలో కాఫీతో వస్తుంది)

శైల: నమస్కారమండీ—

లలి. నమస్కారమండీ— మీరు శైలజనుకుంటాను?

శైల. అవునండీ—

(కప్పు అందించి కూచుంటుంది)

సావి. శివకుమారం బావున్నాడమ్మా?

లలి. (తెల్లబోయి) శివకుమారమా? ఆయనెవరండీ?

సావి: అదేవమ్మా- మీ...అన్నగారో ... తమ్ముడుగారో . ?

లలి: ఓహో. కుమారా? వాడు మా తమ్ముడండి ... బానేవున్నాడు. మొన్ననే మలేరియా వచ్చి తగ్గింది వాడికి-అదికూడా రాశారేమిటి నాన్నగారు?

సావి: మీ తమ్ముడా ఆయన? (అనుమానంగా చూస్తుంది)

లలి: అవునండీ—

శైల (నెమ్మదిగ) అమ్మా మొదలు పెట్టనా మాట్లాడ్డం?

లలి: (ఆశ్చర్యంగా చూస్తుంది)

సావి: (అది గ్రహించి) చూశావామ్మా దీని హాస్యం? మాట్లాడడానికి కూడా నా అనుమతి కావాలిట!

శైల: అమ్మా చెప్పవే.

లలి: మాట్లాడండి శైలజా. నేనూ మీలాంటిదాన్నేకదా? ఏమిటి మీ సందేహం?

శైల : (సిగ్గుగా) ఆయనకి మీరు— అక్క అన్నారు గదూ?

లలి. (ఆశ్చర్యంగా) అవునా ?

శైల : (వంగినంగిగా) అక్కయితే... అమ్మో... అక్కయితే ఏమనాలే...? మర్చిపోయాను...

సావి : (రహస్యంగా) ఏమిటామాటలు? సరిగ్గా మాట్లాడు. అట్లా అడగ్గూడదు. ఇందాక అన్నీ చెప్పానుగా, గుర్తు తెచ్చుకో.

శైల : నువ్వే చెప్పావుగా అందిస్తావని?

పావి : (రహస్యంగావే) చాల్లే సంబడం. (పైకి) మీరు మాట్లాడుతూ వుండండమ్మా- ఇప్పుడే వస్తాను...

(లేచి వెళ్తుంది)

శైల : (ఆలోచిస్తూ వుంటుంది)

లలి : (మౌనంగా చూస్తూ వుంటుంది)

శైల : (హఠాత్తుగా) ఆఁ! గుర్తొచ్చింది (లేచి నిలబడి) రండమ్మా-నమస్కారం— కూచోండి.

లలి : (ఎవరన్నా వచ్చారేమోనని గుమ్మం వైపు చూసి ఎవరూ రాకపోవడంతో ఆశ్చర్యంగా చూస్తూంటుంది)

శైల : పిల్లల్ని తీసుకురాలేదేం ? వాళ్ళ పేరేమిటి? అసలు మీపిల్లలు ఆడపిల్లలా? మొగపిల్లలా ? మీకు ఆడపిల్లలే వున్నారనుకోండి. వాళ్ళంటేనే నాకిష్టం. మొగపిల్లలయితే వాళ్ళే ఇష్టం-అలాగాక ఇద్దరూ వున్నారంటారా ? చాలా బావుంటుంది. ముచ్చటగా- పాప-బాబు-అయితే ... ఎంతో చక్కగా వుంటుంది!

లలి : ఏమిటండీ ? ఎవర్ని గురించి మాట్లాడుతున్నారు మీరు ? ఏదన్నా డ్రామా రిహార్సిల్సు చేసుకుంటున్నారా ?

శైల . డ్రామాకాదూ- పాడాకాదు — మీతోనె నేను మాట్లాడేది. మా అమ్మ చెప్పింది, ఇట్లా మాట్లాడాలని!

లలి : నాతోనా ? నాతో అయితే మరేమిటి పిల్లలంటారు ? నాకింకా పెళ్ళే కాందే ?

శైల : (ఆశ్చర్యంగా) పెళ్ళికాలేదా ? మరి.. మరి...అక్క అయితే పెళ్ళి అయ్యే వుండాలే? పిల్లలు కూడా వుండాల్సిందే! ఇందులో ఎక్కడో ఆబద్ధం వుంది. మీకు పెళ్ళన్నా అయివుండాలి — లేనా ఆయన, ఆయన మీ అన్నయ్యన్నా అయివుండాలి.

లలి : ఏమిటండీ చిత్రంగా మాట్లాడు


# అందంచిందే, శుభ్రమైన నల్లని జుట్టుకు అవసరం- కెఎమ్‌పి కొబ్బరినూనె ఇచ్చే సంరక్షణ.

కెఎమ్‌పి కొబ్బరినూనెలో ప్రకృతిలోగల విశిష్టత ఉంది. వెండిలా తెల్లని ప్రతి నూనె చుక్కాగూడా మీ జుట్టుని కుదుళ్ళనుంచి కొనలదాకా పెంపొందిస్తుంది. శీతాకాలంలో చుండ్రును దూరంచేస్తుంది; వేసవిలో, చర్మాన్నీ, జుట్టునూ ఎండనుంచీ, వేడినుంచీ కాపాడుతుంది. దాంతో యిక మీ జుట్టు శుభ్రంగా, తీరుగా, దువ్వుకోడానికి వీలుగా ఉంటుంది. రోజంతా.

"కెఎమ్‌పి. నేను అచ్చంగా సొంతంగా కోరుకునేది."
కె. ఆర్. విజయ




maa KMP 6 TEL A

తారు? నాకు పెళ్ళి కాలేదంటారేం...? మొన్ననే బి.ఏ. పూర్తి చేశాను. ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకునే ఉద్దేశం కూడా లేదునాకు కొన్నాళ్ళయినా ఉద్యోగం చేసి కానీ నేను పెళ్ళి చేసుకోను.

శైల : ఇంత గట్టిగా చెబుతున్నారే- పెళ్ళి కాలేదని. ఆఁ... ఉండండి. కాలేజీ చదువైంది. ఉద్యోగం చేస్తున్నారు అయితే మీరు విప్పిందేకాంగా ఆయనకి చెల్లెలే... కాదవడానికి వీల్లేదు. నేనంత తెలివితక్కువ దాన్ని కాదులెండి మరీ.

లలి : ఆయనంటే కు రేనా? వాడు మా తమ్ముడేనండీ ముమ్మాటికీ. అయినా మా కుటుంబ విషయాలన్నీ ఇన్ని వివరాలూ అవీ మీకెందుకండీ. వాడు మా తమ్ముడయితే మీకేం? అన్నయితే మీకేం? నాకు పెళ్ళయితేనేం? కాకపోతే ఏం?

శైల: అమ్మ అమ్మ... అలా అనకండీ! ఉన్నదంతా దంతోనే ఉంది అయితే... నా కిప్పుడొకటి అర్థమయింది. మీరు ఆయనకి అక్క అయినా మీకింకా పెండ్లి కాలేదు. కాలేజీ చదువులు చదివి ఉద్యోగం చేస్తున్నారు

లలి : ఉద్యోగం ఇంకా చెయ్యడం లేదు. చెయ్యాలి

శైల: సరే అయితే. నేను మీతో మాట్లాడాల్సింది, మీరు ఆయనకి అక్క అయినా, మా అమ్మ చెప్పిన చెల్లెలి క్వాలిఫికేషన్సు మీలో వున్నాయి. కాబట్టి నేను మీతో ఆయన చెల్లెలితో మాట్లాడినట్లే మాట్లాడాలి అన్నమాట!

లలి : (అర్థం కానట్లు చూస్తుంది)

శైల : (అదేమీ పట్టించుకోకుండా గబగబా) హలో! నమస్కారమండీ! మీ రే కాలేజీలో చదివారు? మీ గ్రూపేమిటి? మీ కిప్పటి సినిమాలు నచ్చుతాయా? లేకపోతే పాతవా? ఎందుకు? నేటి సినిమా పాటల గురించి మీ అభిప్రాయమేమిటి? ఇప్పుడువచ్చే నవల సాహిత్యంలో ఎవరివి నచ్చుతాయి మీకు? మీ అభిమాన రచయిత ఎవరు? ఎందుకు? మీరు ఉద్యోగం చెయ్యబోయేది ఎక్కడ? ఆ వూరి పేరు చెబితే దాన్ని పొగుడుతాను.

లలి : (తనలో) పాపం- మెంటల్ కేసు కాబోలు!

శైల : (నవ్వుతూ) మీ చీర చాలా బావుందండీ. అసలా కట్టుకున్న తీరు బావుంది. మీకు నప్పింది చీర! కుంకుమ బొట్టు ఎంత బావుందో మీ మొహానికి! ఆఁ! వుండండి - చూడనివ్వండి సరిగా! మీరు సన్నంకాదు ... ఆఁ ... మరీ లావూ కాదు...చక్కగా వున్నారు. అసలిట్లా వుండే వాళ్ళంటేనే నాకిష్టం....

లలి : (కొంచెం సంతోషంగా) థాంక్సండీ!

శైల : అమ్మయ్య...అంతేనండీ ..నేను మాట్లాడాల్సినవన్నీ అయిపోయాయి నేను మీకు నచ్చానా?

లలి : చాలా నచ్చారు - (భుజంమీద చెయ్యివేస్తుంది)

శైల : థాంక్సండీ-చాలా థాంక్స్-

సావి : (నవ్వుతూ) లేమ్మా - లలితా స్నానం చేద్దువుగాని శైలా నవ్వు తయారవు లలిత స్నానం అయ్యాక - లలితని కాలేజీకిట తీసుకువెళ

శైల : సరేనమ్మా! అట్లాగే

(అందరూ నిష్క్రమణ)

(తెర)

## నాలుగవ అంకం

(అదే గది. అదే అలంకరణ. సావిత్రమ్మ అక్కడ వున్న సోఫాలో కూచుని భాగవతం చదువుకుంటూ వుంటుంది)

సావి (చదువుతున్నదల్లా ఆపి) ఏమిటో.. పొద్దుననగా వెళ్ళిన ఈయన అయిపు లేరు కాలేజీకని వెళిన శైలజా, లలితా కూడా ఇంకా లేదు వెర్రి పిల్లకి మాట్లాడ్డం కూడా దు అమ్మాయి ఏమనుకుంటోందో దీని గురించి. అక్కడికి వెళ్ళి ఏం చెప్తుందో గూడా! ఏడుకొండలవాడా! ఈ సంబంధమయినా కుదిరితే నీ కొండకొస్తాం (దణ్ణం పెడుతుంది) ఆడపిల్లను కన్నందుకు ఎన్ని పాట్లురా భగవంతుడా!

(విమల ప్రవేశం)

విమ : అత్తయ్యా! ఇక్కడున్నావా? పోయి భోంచేసి రారాదూ? కాసేపు పడుకో వచ్చు పిల్లంతా ఎప్పటికి వస్తారో నే మంచలేను బాబూ అంత సేపు కని పెట్టుకుని పిల్లకి పెట్టి నేను తినేశా

సావి : ఏం తిండిలేనే ఎప్పుడూ తినే తిండేగా?


విమ : అయినా తప్పుతుందా ఏ పూట కాపూట వండుకోవాల్సిందే- తినాల్సిందే కదా?

సావి : నువ్వన్నదీ నిజమేలే! పిల్లేది- పడుకుందా?

విమ : ఆ పడుకుంది.

(ఇంతలో 'పోస్ట్' అన్న కేక వినబడుతుంది. విమల గబుక్కున లేచి బయటికి వెళ్తుంది. తిరిగి చేతిలో ఉత్తరంతో వస్తుంది)

సావి : ఎక్కణ్ణుంచే ఉత్తరం?



# రష్యన్ భాషలో ఆసియా, ఆఫ్రికా రచయితల రచనలు

ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని ఆధునిక రచయితల నవల రచనలు, నాటకాలు, కవితలను పదకొండు సంపుటాలుగ రష్యన్ భాషలోకి అనువదించి ప్రచురించేందుకు రెండు ప్రముఖ సోవియట్ ప్రచురణ సంస్థలు — ప్రగతి ప్రచురణాలయం, ఖుదోజె స్త్వెన్నియా లితరేచరా- గ్రంథాలను ఎంపిక చేశాయి. వలస పరాధీనతా సంకెళ్లను ఛేదించుకొని, జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న ఆసియా, ఆఫ్రికా ప్రజల సాహిత్యాన్ని సోవియట్ యూనియన్‌లోని విస్తృత పాఠకలోకానికి పరిచయం చేయడం, వివిధ దేశాల ప్రజల సహకారంతో సాంస్కృతిక పురోగతికి దోహదం చేయడం లక్ష్యంగా ఈ గ్రంథాల ప్రచురణ జరుగుతూ వుంది.

అనువాద గ్రంథాలను ఎంపిక చేసుకోవడంలో యీ ప్రచురణ సంస్థలు రచనల సమకాలీనతను, ఉన్నత కళా విలువలను, మానవతా భావాన్ని పరిగణనలోకి తీసుకున్నాయి.

తొలి రెండు సంపుటాలలో 1940-50 మధ్య కాలంలోని మధ్యప్రాచ్య, ఆఫ్రికా దక్షిణాది రచయితల గ్రంథాలు వున్నాయి. ఈ రెండు సంపుటాలు ప్రస్తుతం వెలువడ్డాయి. 1980 లో విడుదలయ్యే మూడవ సంపుటిలో బంగ్లాదేశ్, భారత్, శ్రీలంక యీ ప్రాంతంలోని ఇతరదేశాల రచయితల నవలలు, కథలు వున్నాయి.

భారతీయ రచయితలు — భారతీయ రచయితలలో తకాజి శివశంకర్‌పిళ్లై (మలయాళం), కృష్ణచందర్ (ఉర్దూ), ఇంకా పంజాబీ, హిందీ, బెంగాలీ రచయితలు. తమిళ రచయితలు ఖిలన్, టి. జానకిరామన్, జయకాంతన్ మున్నగువారి రచనలు ఉన్నవి.

# ఇంటర్వ్యూ

విమ : అదే చూస్తున్నా... మామయ్యకి వచ్చింది... పెళ్ళివారి దగ్గర్నించి లాగ వుంది. విప్పి చదవనా ?

సావి : చదువు...ఫరవాలేదులే...

విమ : (చదువుతుంది)

మహారాజశ్రీ హరిరావుగారికి,

నమస్కారములు. ఉభయకుశలోపరి. మీకీ ఉత్తరం ఎట్లా రాయడమో తెలియడంలేదు. అయినా విషయం రాయక తప్పడంలేదు. మా అబ్బాయి మేమిట్లా సంబంధాలు చూస్తూండగానే, మాతో చెప్పకుండానే — ప్రేమవివాహం చేసుకుని వాకిట్లోకి దిగాడు. అందుకని మా అమ్మాయిని ఇప్పుడు మీ ఇంటికి పంపడం లేదు మేమంతా ! విచిత్ర పరిస్థితిలో ఉన్నాము. నా స్థితిని మీరు అర్థం చేసుకుంటారని ఆశిస్తాను.

ఇట్లు,
సత్యనారాయణ.

సావి . అయ్యో ఎంతపని జరిగింది ! ఈయన మీ మామయ్య బాల్య స్నేహితుడు గదా— ఈ సంబంధం తప్పకుండా అవుతుందనుకున్నాను ఇదీ తప్పిపోయింది పోనిలే ఏంచేస్తాం — మనకి ఆ గీత లేదు అనుకుందాం.

విమ : ఇంకా నయం, ఆయన పెద్దమనిషి కాబట్టి ఉత్తరమైనా రాశాడు. రాయని వాళ్ళు ఎంత మంది ? అత్తయ్యా అప్పనుగానీ, నీ విచారం అట్లా వుంచు ... మరి పిల్చి పంపలేదన్నాడ గదా- ఈ అమ్మాయెవరు ? అది ఆలోచించవే ?

సావి : అవునేవ్! నిజమే ఇదెవత్తె ? మనింటికెందుకొచ్చినట్లు ? దీని నాటకం పాడుగాను, దబ్బరంగా ఇంట్లో మకాం వేసింది. ఇదో ఎత్తుగడ కాదు కదా ? అదేదో పేపర్లో చదివాను. రకరకాలుగా ఇంట్లో కొస్తున్నారుట దొంగలు ! చూడు చూడు. ఇంట్లో వస్తువులన్నీ వున్నాయో లేదో. దాని సూట్‌కేస్ తీసికెళ్ళిందా ?

విమ : అసలు నువ్వే- అడ్డమయిన వాళ్ళనీ లోపలికి రానిచ్చి మర్యాదలు చేస్తావు. మనకే కాఫీకి గతిలేక ఛస్తుంటే ఒకపక్క వచ్చిన వాళ్ళందరికీ కాఫీలు, ఫలహారాలు అందింపులూ ! ఇల్లు గుల్ల చేస్తున్నావు.

సావి అనండే. అందరూ నన్నే అనండి. తేరగా దొరికానుగా, అనకేం చేస్తారు?

(అంతలో తలుపు దబదబ ఎవరో బాదుతున్న శబ్దం. విమల తలుపు తీయడానికి విసురుగా వెళ్తుంది.)

(శైలజ ఆయాసంతో ప్రవేశం - వెనకే విమల )

శైల : అమ్మా—అమ్మా- మోసం జరిగిపోయింది. ఆ లలిత మనింటికోసం రాలేదు. కాలేజీలో ఇంటర్వ్యూ కోసం వచ్చింది. పెళ్ళికొడుక్కి అక్క కాదు- చెల్లెలూ కాదు ! ఆ కాలేజీ లెక్చరర్ శ్రీహరిరావుగారు లేరూ ఆయన స్నేహితుడి కూతురుట ! వాళ్ళింటి కోసం వచిందిట. వాళ్ళిల్లే అనుకొని మనింటికొచ్చిందిట. ఈ ఊరు రావడం ఇదే మొదలట. పొరపాటు జరిగింది క్షమించమంది ఆయన కాలేజీ [illegible]బడి ఆ అమ్మాయిని వాళ్ళింటికి తీసికెళ్ళాడు— తరవాత వచ్చి సామాన్లు తీసుకుంటుందిట.

సావి . తెలిసిందిలే సంగతంతా మాకూడా!

శైల : ఎట్లా తెలిసింది ?

విమ . వాళ్ళే ఉత్తరం రాశార్లే... అది సరేగాని, మరి ఆ శివకుమార్ తన అన్నో తమ్ముడో అంది!

శైల : అదా ? వాళ్ళ తమ్ముడి పేరు రఘు కుమార్‌ట ! మనం అడిగేది ఆ అబ్బాయి గురించే అనుకుందిట ! మనం 'ఆయన' 'ఆయన' అంటుంటే, ఆశ్చర్యపోయిందిట ! ఇంతకీ ఆ అబ్బాయి వయసు ఎంతో తెలుసా ? ఏడేళ్ళుట !

సావి, విమ : (నవ్వుతూ) బానేవుంది మొత్తానికి ! మంచి ఇంటర్వ్యూనే !

( అందరూ నవ్వుతుండగా - తెర )

( సమాప్తమ్ )